**ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!**

# మూడు గంటలైతే.. బతుకుడెట్లా..



- కరెంట్‌పై కాంగ్రెస్ పిచ్చి కూతలకు ఆగ్రహం
- 10 హెచ్‌పీ మోటర్లతో తడిసి మోపడే..
- పెద్ద మోటర్లతో ఆర్థిక కష్టాలే అంటూ ఆందోళన
- ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతామంటున్న రైతులు

## మూడు గంటల కరెంట్‌తో కన్నీళ్లే..

మూడుగంటల కరెంటుతో వ్యవసాయం మానుకోవాల్సిందే. ఆ కరెంటుతో రైతులకు కన్నీళ్లే మిగులుతయ్. మూడు గంటలే అంటే 5 హెచ్‌పీకి బదులు 10 హెచ్‌పీ మోటర్ పెట్టాలంటున్నరు. ఆ మోటర్ ఖర్చు ఎవరు భరిస్తరు. కరెంట్ లోడ్ ఎక్కువైతే మోటర్, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతయ్. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే వ్యవసాయం ఖతం కావాల్సిందే. మూడుగంటల కరెంట్‌తో పొలాలన్నీ ఎండిపోవుడే. రైతు గోస తెలిసినోడెవ్వడు 3 గంటల కరెంట్ ముచ్చట చెప్పడు. కాంగ్రెస్ హయాంలో మూడుగంటల కరెంట్ సంగతి జూసినం. రాత్రొస్తదో పగలొస్తదతో తెలియదు. పొద్దు, మాపు బాయికాడ, బోర్లకాడ పడిగాపులు కాయాలే. పురుగు, భూషికానక కష్టాలు పడినం. రెండు రోజులు ఆదమరిస్తే మడి ఎండిపోయే ది. తెలంగాణ వచ్చినంక మాకు గోస తప్పింది. 24 గంటలు కరెంట్ ఇస్తున్నరు.

**- మల్లయ్య, రైతు, అయిజ, జోగులాంబ గద్వాల**

## ట్రాన్స్‌ఫార్మర్లు పెలుతయ్..



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పిన మూడుగంటల కరెంటుతో పావెకరం కూడా తడవదు. తెలంగాణ ప్రభుత్వం ఆమలు చే స్తున్న 24గంటల విద్యుత్ వల్ల రైతుల ఆత్మ హత్యలతోపాటు విద్యుత్ ప్రమాదాలు తగ్గా యి. నిరంతర ఉచిత విద్యుత్‌తో బీడు భూ ములు సైతం మాగానులుగా మారాయి. మాకు వీలున్నప్పుడల్లా చేనుకు వెళ్లి నీళ్లు పారిం చుకుంటున్నం. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ని రోజులు కరెంట్ సరిగ్గా ఉండేది కాదు. దీం తో పంటలు ఎండిపోయి అన్నదాతలు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునేవారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న 24గంటల విద్యుత్ పథకంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. రైతులు 10ఎచ్‌పీ మోటర్ పెట్టుకుంటే ట్రాన్స్‌పార్మర్లు పేలిపోతయ్. కాంగ్రెస్ నాయకుల మాటలను మేం నమ్మం. వారు అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.

**-జనార్దన్‌రెడ్డి, ప్రాగటూర్, ఉండవెల్లి మండలం**

## ట్రాన్స్‌ఫార్మర్లు పాడైతయ్..



కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడుగంటల కరెంటిస్తే రైతులకు మళ్లీ కష్టాలు మొదలైనట్లే. ఇగ రైతులందురూ 10హెచ్‌పీ మోటర్లు పెడితే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు పాడైతయ్. మళ్లీ వాటి రిపేర్ల ఖర్చు కూడా రైతుమీదే వేస్తరు. అసలు ఎపుసం ఎట్లా చేస్తరనేది కాంగ్రెస్ లీడర్లకు తెలిసినట్లు లేదు. ఇప్పుడు రూ.లక్ష పెట్టి కొత్త మోటర్లు పెట్టడం అసాధ్యం. 24గంటల కరెంటిస్తేనే వీలైన సమయంలో పంటలకు నీళ్లు పెడ్తరు. అప్పుడే ట్రాన్స్‌ఫార్మర్ల మీద భారం పడదు. సీఎం కేసీఆర్ ఏమి చేసినా ఆలోచించే చేస్తరు. ఆయన ఏం చేసినా రైతులకు మంచి చేయడానికే.. గీ కాంగ్రెసోళ్లను నమ్మితే నట్టేట మునుగుడే.

**-తాయన్న, హమాలీ కాలనీ,గద్వాల**

## సెల్‌ఫోన్ చార్జింగ్‌కు కూడా సరిపోదు



కాంగ్రెసోల్లు మూడు, నాలుగు గంటల కరెంటు సరిపోతదని అంటున్నరు. అది సెల్‌ఫో న్ చార్జింగ్‌కు కూడా సరిపోదు. కరెంటు గురిం చి కాంగ్రెసోళ్లకు మాట్లడే అర్హతేలేదు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇవ్వడంతో పాటు సెలూన్ షాపులకు ఉచితంగా కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరవలేం. మండలంలో 200కు పైగా షాపులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇస్తున్నరు. దీంతో షాపు అద్దెలు, కరెంట్లు బిల్లులతో ఇబ్బం దులు పడుతున్న వారికి ఊరట కలిగింది. సాగునీటికి, విద్యుత్ సరఫరాకు కరెంట్ నిరంతరం ఉండడంతోనే షాపులు నడుపుతూ నే వ్యవసాయం చేస్తున్నాం. రైతుల క్షేమం, సంక్షేమం అలోచించిన మహానుభావుడు సీఎం కేసీఆర్. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సంతోషంగా ఉన్నారు.

**- భాస్కర్, నాయిబ్రాహ్మణ సంఘం మండల మాజీ అధ్యక్షుడు, పైపాడు**

## మల్ల గొడవలు షురూ ఐతయ్..



గతంల మోటర్లను నమ్ముకొని పంట సాగుచేసే రైతుల పరిస్థితి దారుణంగా ఉండేది. ఒకానొక టైంలో గ్రామాల మధ్య గొడవలు జరిగేంత సమస్య ఉండేది. మా గ్రామ శివారుకు పక్కనే ఉన్న బస్సాపురం రైతులకు ఉమ్మడిగా 100 హెచ్‌పీ కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్ ఉండేది. ఈ ట్రాన్స్‌పార్మర్‌పై మా గ్రామాల రైతులవే గాకుండా బస్సాపురం రైతుల మోటర్లకు కనెక్షన్ ఉంటుండె. పగలు నాలుగు గంటలు, రాత్రి మూడుగంటలు వచ్చే కరెంట్‌కు రెండు ఊళ్ల రైతులు ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫారంపై లోడ్ పడి కొంతమంది రైతుల మోటర్లు ఎత్తుకోపోయేవి. కొందరివి లోవోల్టేజీతో కాలిపోయేవి. దీంతో కొంతమంది రైతులు తక్కువ టైంలో ఎక్కువ నీటిని తోడటానికి ఎక్కువ హార్స్ ఫవర్ (10హెచ్‌పీ) మోటర్లు బిగించెటోళ్లు. దీంతో తక్కువ హార్స్ ఫవర్ మోటర్లు ఉన్న రైతులు అడ్డుకోవడానికి ప్రయత్నించి గొడవ పడేటోళ్లు. పొలానికి నీళ్లు పారించాలంటే పనులన్నీ వదులుకొని బావుల వద్ద పడిగాపులు కాయడం, విషపురుగుల బాధ, చీకట్లో నీరు పారించడానికి ఇబ్బందులు.. ఆ కాలాన్ని తలుచుకొంటే ఒక పీడ కలలా అనిపిస్తుంది. ఇప్పుడు నీళ్లు పారించనిక్కె రైతులకు ఇబ్బందులు లేవు. ఎప్పుడైన వెళ్లి నీళ్లు పారించుకోవచ్చు. రైతులకు మేలు చేసిన కేసీఆర్‌ను ఎన్నటికీ మరువం.

**- కోట్టిరెడ్డి తిమ్మాపూర్ ఇటిక్యాల మండలం**

## నిద్రలేని రాత్రులు గడపాల్సిందే..



తెలంగాణ వచ్చాక 24గంటల కరెంటు ఇస్తున్నరు. రైతులకు పగటిపూ ట నీళ్లు పారింటి రాత్రిపూట హాయిగా ఇంటికాడ పండుకుంటున్నరు. అప్పుడైతే అర్ధరాత్రికి కరెంటిచ్చేటోళ్లు. బ్యాట్రీలు తీస్కొని చేన్లకు పోతే పురుగు, పుట్ర కరిసి, చీకట్ల తీగలు తగిలి శానామంతి సచ్చిపోయిండ్రు. కరెంటు సక్కగ లేక నానా కష్టాలు పడ్డం. 24 గంటల కరెంటు పుణ్యమా అంటూ ఇబ్బందులు లేని జీవితం గడుపుతున్నం. ఒకవేళ కొత్త ప్రభుత్వం ఏర్పాటై 7గంటలు, 9 గంటలు కరెంటిస్తే మా జీవితాల్లో చీకట్లు అలుముకుంటయ్. రైతులు మళ్లీ మొదటికొచ్చి నిద్రలేని రాత్రులు గడపాల్సిందే. కాంగ్రెసోళ్లకు రైతులంటే గిట్టదు. అందుకే మాకు ఇబ్బంది తెచ్చే ఆలోచనలే చేస్తున్నరు. వీళ్లకు అధికారం ఇస్తే మళ్లీ ఇబ్బందులు పడాల్సిందే. ప్రతిఒక్కరూ ఆలోచించాలి. గతంలో ఎట్లుంటిమి? ఇప్పుడెట్లున్నమని ఒకసారి ప్రశ్నించుకుంటే మనకే అర్థమైతది.

## వ్యవసాయం కనుమరుగైతది..



24 గంటల కరెంటు ఉన్నం దుకే తల్లి పిల్లలం కంటినిం డా నిద్ర పోతున్నం. నా చిన్నతనంలో కరెంట్ కోసం మా నాన్న పడిన కష్టం గుర్తుకొస్తే కళ్లలో నీళ్లు తిరుగుతయ్. రాత్రి వేళలో సరిగా ఇంటి వద్ద ఉండేవాడు కాదు. మధ్యరాత్రిలో కరెంటు వచ్చేది. రాత్రి తిన్న వెంటనే సేనుకు వెళ్లేవాడు. కరెంటు వచ్చే వరకు నిద్రకా సుకొని ఉండేవాళ్లు. కరెంటు రాంగనే సేను నానుపుకొనే వాళ్ల మధ్యలో కరెంటు పోతే ఇంక తెల్లారే వరకు ఇంటికి రాక పోయేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కేసీఆర్ దయ తో మా యువరైతులకు ఎంతో మేలు జరుగుతుంది. కాలానికనుగుణంగా వ్యవసాయంలో మార్పులొచ్చాయి. కాంగ్రె సోళ్లు మూడుగంటల కరెంటు చాలు అంటున్నరు. అదే జరిగితే వ్యవసాయం కనుమరుగైతది. రైతులకు తీరని అన్యాయం జరుగుతుంది. కాబట్టి కాంగ్రెసోళ్లను నమ్మొద్దని నేను చాలామంది రైతులకు చెప్తున్నా. రైతుల కోసం కేసీఆర్ ఇంతగానం ఎందుకు చేస్తున్నాడురా అని మా నాన్న నాతో అంటుంటాడు. ఆయన రుణం తీర్చుకోలేనిది. ఇంట్లో పిల్లలకు బట్టలు తేవాలన్నా ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు కొత్త బట్టలు లేనిదే పండుగ చేసుకోవట్లేదు.

**- శరత్‌రెడ్డి, రైతు, గువ్వలదిన్నె**